# నెంబర్ వన్



అమెరికా నుండి ఫ్లయిట్‌లో ఇండియా వస్తున్న హర్ష మనసు నిండా భానుమతి రూపం ఆక్రమించింది. మరోసారి వాచీ చూసుకున్నాడు.

పావుగంటలో స్వంత గడ్డ మీద అడుగు పెడుతున్నాడు.

ఐదేళ్ళు అమెరికాలో ఉన్నా ఆశలన్నీ భానుమీదే ఉండేవి. ప్రతీక్షణం ఆమె గురించీ కలవరించేవాడు. అప్పుడే తెలిసింది ఆమె గొప్పతనం.

చివరికో విషయం అర్థమైంది. ఆమెకి దూరమై మరి బ్రతకలేడని. యవ్వనంలో ప్రేమ బీజం పడుతుందంటారు.

కానీ... ఆ మన్మధుడి దయ వల్లో, మరెవరి కటాక్షమో తెలీదు.


ఇంటిలోనే క్లాస్ మేట్ భానుమతిని చూడగానే తనలో ప్రేమ బీజం అంకురించింది.

శృంగార నాయికలా... పసిమిఛాయతో... అపురూపమైన లావణ్యంతో.. ఆగని ప్రవాహంలా ఉత్సాహంగా కనిపిస్తున్న ఆమెని చూడగానే తనలో శృంగార చేష్టలు మొగ్గతొడిగాయి. క్రమంగా పూవులై గుబాళించాయి!

అదృష్టవశాత్తు తన పక్క బెంచీ మీదే కూర్చునేది. చేయి తగిలినప్పుడల్లా ఏదో హాయి. చలికాలంలో మంట తగిలినట్లు.. వెచ్చగా అనిపించేది.

ప్రతీ సబ్జెక్ట్‌లోను భానుకి ఫస్టుమార్కులే.

టెన్త్ క్లాసు అత్తెసరు మార్కులతో పాసై రికమండేషన్ మీద ఇంటర్‌లో సీటు సంపాదించిన తనకి ఫస్టు మార్కులెప్పుడూ రాలేదు. అవెప్పుడూ ఆమడదూరమే. ఆడపిల్లల జడలు లాగడంలోను, అల్లరి చేయడంలోను ఫస్టు అనిపించుకొని అలవాటుగా భాను జడ కూడా లాగాడొకసారి. అదే టర్నింగ్ పాయింట్. ఆశ్చర్యమేమిటంటే అందరమ్మాయిల్లా భాను సిగ్గుపడలేదు. కోపంగా చూళ్ళేదు. తన గురించి లెక్చరర్‌కి కాని, ప్రిన్సిపాల్‌కి కానీ



విశ్వనాధ రమ

రిపోర్ట్ చేయలేదు.

''సాయంకాలం ఏటి గట్టుకి రా హర్షా! తీరిగ్గా మాట్లాడుకుందాం!'' అంది.

ఎగిరి గంతేసాడు. ఏం మాట్లాడుతుందోనని ఒళ్ళంతా పులకింతలు. జన్మంతా తనదేననిపించింది. హుషారుగా ఏటి వైపు నడిచాడు. ఏరులా ఆనందం ఒకపక్క పొంగిపొరలిపోతోంది.

అప్పటికే తెల్లటి పట్టులంగా వోణీతో.. దంతపు బొమ్మలా ఏటి ఒడ్డున భాను కూర్చుని తన కోసం నిరీక్షిస్తోంది. తన ఒళ్ళంతా ఏదో మత్తు ప్రవేశించింది.

అదృష్టం అంటే తనదే అనిపించి ఆమెకెదురుగా కూర్చున్నాడు.

''హర్షా! నీకు మంచి స్వీటు తెచ్చాను. కళ్ళు మూసుకో ఇస్తాను!'' అంది.

ఆనందంగా కళ్ళు మూసుకున్నాడు స్వీటు నోట్లో పెడుతుందేమోనని.

అంతే! ఛెళ్ళు ఛెళ్ళు మంటూ ఎన్ని లెంపకాయలు కొట్టిందో తెలీదు.

''ఆడపిల్లల జడలు లాగడం గొప్పకాదు. హీరో వైతే నాకన్నా ఎక్కువ మార్కులు సంపాదించు. అది ఈ జన్మకి నీకు సాధ్యం కాదు. రాత్రి, పగలు తేడా లేకుండా నేను చదువుతాను. నువ్వు సినిమాలు చూస్తావు. షికార్లు చేస్తావు. నీకు ఫస్ట్ మార్కులు రావడం కూడానా! నాకంటే ఎప్పుడు నువ్వు క్లాసు ఫస్ట్ వస్తావో... అప్పుడు నువ్వు నా జడ ఎన్నిసార్లు లాగినా ఊరుకుంటాను. గాల్లో ముద్దులు కాదు నిజమైన ముద్దులు ఎన్ని వేలు పెట్టినా సంతోషపడతాను'' అంది ఆవేశంగా.

ఒక్కసారిగా తల దిమ్మెక్కిపోయింది. కానీ.. ఆ చివరి మాటలు వేణువులా.. కోయిల కూజితంలా.. మృదుమధురంగా చెవుల్ని పోశాయి.

ఈ రోజెంత శుభదినం. భాను లాంటి పాలరాతి బొమ్మకి ముద్దు పెట్టుకునే క్షణాలు దగ్గరున్నాయి. కష్టపడితే... తప్పకుండా ఫలితం సిద్ధిస్తుంది.

''క్లాస్ ఫస్ట్ వస్తే.. నిన్ను ముద్దులతో ముంచేయవచ్చన్నమాట!'' ఛాలెంజ్ చేస్తున్నట్లుగా అన్నాడు.

భాను తలెగరేసింది. ''ఒక్క ముద్దులే కాదు నేనెప్పుడూ నీ స్వంతమే అనుకో. అయినా అది నీకు సాధ్యం కాదులే. ఆఫ్ట్రాల్! అత్తెసరు మార్కులతో టెన్త్ పాసయ్యావు. నువ్వు నాతో పోటీ పడటమా!'' అంది.

ఆ క్షణంలోనే అక్కడి నుంచి సుడిగాలిలా ఇంటికొచ్చాడు.

పుస్తకాలు ముందేసుకున్నాడు. తనే పుస్తకమయ్యాడు.

ఒక్కొక్క జవాబు అర్థమయ్యేటట్లు చదివి పుస్తకం మీద రాయడం అలవాటు చేసుకున్నాడు.

ఆ రోజు రాత్రి తండ్రి పాకెట్ మనీ ఇవ్వబోతూంటే వొద్దని వారించి అన్ని సబ్జెక్ట్‌లకి ట్యూషన్లు పెట్టమన్నాడు.

తండ్రి ముక్కు మీద వేలేసుకుని ఆనందంగా ట్యూషన్లు పెట్టించాడు. తన చదువు చూసి ఉబ్బి తబ్బిబ్బయ్యేవాడు.

కష్టపడి చదవడం, చిత్తశుద్ధితో దృఢ సంకల్పంతో పాఠాలు వినడం, రోజూ ఇదే తన దిన చర్య. కళ్ళముందు భాను అందాలు కవ్విస్తూ ఛాలెంజ్ చేస్తూంటే రాత్రుళ్ళు నిద్రపట్టేది కాదు. భానుని స్వంతం చేసుకోవాలి. ప్రతి క్షణం ఇదే ఆలోచన.

తనలో మార్పుకి స్నేహితులే కాదు, లెక్చరర్స్ కూడా ఆశ్చర్యపోయేవారు. లక్ష్యసాధన కోసం.. ఒక్కొక్కప్పుడు అన్నం కూడా తినేవాడు కాదు. భాను చెక్కిలి మీద నడుం వొంపులో ఎప్పుడు ముద్దుల వర్షం కురిపిస్తానా అనే ఆలోచనే నిరంతరం మస్తిష్కంలో పరిభ్రమించేది.

ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలయ్యాయి. వేసవి సెలవుల్లో కూడా పుస్తకాలు చదువుతూంటే ఇంటిల్లిపాదీ ఎంత సంతోషించారో!

''ఇన్నాళ్ళు రోమియో వెధవ నా కడుపున

## పోటీ మంచిదే!

**సినీరంగంలో పోటీ వెరైటీగా ఉంటుంది. శిల్పాషెట్టి, షమితాషెట్టిల లాగే ఇపుడు రియా, రైమా సేన్‌లు కలిసి నటిస్తున్నారు. ఇప్పుడీ సోదరీమణుల జంట ఓ బెంగాలీ సినిమాలో మెరుపులు మెరిపించనున్నారు. 'మేమిద్దరం అక్కాచెల్లెళ్లమే అయినా మా నటన వేరుగా ఉంటుంది. పోటీ పడి నటిస్తున్నాం. మా దృష్టిలో బంధుత్వం, నటన రెండు పార్శ్వాలు. వేటికవి వేరుగా ఉండాలి. పోటీవల్ల నాణ్యత, పేరు వస్తాయి. మేమిద్దరం ఆలోచిస్తున్నది అదే' అంటోంది రియాసేన్. వీరిద్దరి పోటీ వల్ల ప్రేక్షకులకి ఏమైనా మేలు జరుగుతుందంటారా?**



పుట్టాడని తెగ చింతించేవాణ్ణే. కానీ.. నా కడుపున రత్నం పుట్టింది'' అంటూ తండ్రి రామ్మోహన్ గర్వంగా తల్లి వైపు చూసేవాడు.

''కాదండీ! వజ్రం పుట్టింది'' తల్లి కాత్యాయనిలో ఆనందం పొంగి పొరలేది. వాళ్ళకేం తెలుసు? ఈ వజ్రం వెనుక నవనవలాడే భాను రూపం ఉందని!

ఇంటర్ ఫస్టియర్ కాలేజి ఫస్టు వచ్చాడు.

ఈసారి భాను ముక్కున వేలేసుకుంది. సిగ్గుతో మెలికలు తిరిగిపోయింది. పాపం! చేసిన ఛాలెంజ్ గుర్తొచ్చింది కాబోలు.

''హర్షా! నువ్వు మామూలు మనిషివి కాదు. నీకు తప్పకుండా ఇంజనీరింగ్‌లో సీటొస్తుంది. అమెరికా వెళ్తావు!'' అంటూ ఒకటే పొగడ్తలు.

తనకి మండిపోయింది. ''ఆ

పొగడ్తలు చాలు. సాయంకాలం ఏటి ఒడ్డుకిరా! అమెరికా వెళ్ళొచ్చేవరకు మళ్లీ ముద్దులిచ్చేది లేదని షరతు పెడితే ఒప్పుకోను. నాకు సొంతమవు. ఇప్పుడు నేనే నెంబర్ వన్. నువ్వు చేసిన ప్రామిస్ గుర్తుందిగా. నీకోసం..ఎంతలా కష్టపడి చదివానో! ఒకవేళ సాయంకాలం ఏటి ఒడ్డుకి రాకపోతే, కాలేజీ మానేసి మళ్లీ రోమియోలా అమ్మాయిల వెంటప డతాను. నువ్వు వస్తే..కష్టపడి చదివి ఇంజనీర్ని అవుతాను!'' దృఢంగా అన్నాడు.

''ఆ తర్వాత!'' ఆశగా అంది భాను.

''అమెరికా వెళతాను''

''ఆ తర్వాత?''

''నిన్ను పెళ్ళాడతాను!''

''నిజమా!''

''మరి నేను అమెరికా వెళ్ళడానికి నువ్వే కదా కారణం!''

''అయితే తప్పకుండా ఏటి ఒడ్డుకి వస్తాను!'' జలపాతంలాంటి ఉత్సాహం ఆ వదనంలో కనిపించింది.

ఆ సాయంకాలం ఏటి ఒడ్డున కూర్చున్న భానుని అమాంతం వాటేసుకున్నాడు. ముద్దుల వర్షం కురిపించాడు. గంగ వెర్రులెత్తిపోయాడు.

ఒంటినిండా గాఢమైన మత్తు. తీయ తీయగా పాకుతోంది. ఇంకా ఏదో కావాలనిపిస్తోంది. భాను ఒడిలో తల పెట్టుకున్నాడు.

''భానూ! నీకు దూరంగా బతకడం నా వల్ల కాదు. మనం పెళ్ళి చేసుకుందాం!'' అన్నాడు.

ఉలిక్కిపడింది భాను. ''అప్పుడే మనకి పెళ్ళా!''.

''పెళ్ళికి వయసుతో సంబంధమేమిటి? నిన్ను మనసారా ప్రేమిస్తున్నాను. నువ్వు లేకపోతే బ్రతకలేను''

కిలకిలా నవ్వింది భాను. ''హర్షా! నువ్వెంత అమాయకుడివి. జీవించడానికి ప్రేముంటే సరిపోదు. మనం బతకడానికి డబ్బు కావాలి'' అంది.

కొన్ని క్షణాలు ఆలోచించి అన్నాడు.

''ఇంటరవగానే చిన్న ఉద్యోగంలో జాయినై నిన్ను పోషిస్తాను''

అంతే! ఠక్కున తన మీద పడి నోరు మూసేసింది. అలా మూయడంలో ఆమె పైట కాస్త జారింది. ఆమెని మరింత గట్టిగా వాటేసుకున్నాడు. ఆ గుండెలమీద ముద్దులవర్షం కురిపించాడు.

భాను లాలనగా చేయందుకుని ''ఇంజనీరై.. అమెరికా వెళ్ళవలసిన వాడివి చిన్న ఉద్యోగం చేసి నన్ను పోషించడమేమిటి? నీలో అనంతమైన పట్టుదల, దృఢ సంకల్పం వున్నాయి. కాస్త నిగ్రహం అలవర్చుకో. రోజులిట్టే గడిచిపోతాయి. అమెరికా నుండి వచ్చాక నిన్ను పెళ్ళాడతాను!'' అంది.

ఆమె వైపు తదేకంగా చూస్తూ ''ఈ హర్షని తక్కువ అంచనా వేయకు భానూ! నేను అమెరికా వెళ్ళి తప్పకుండా వచ్చి నిన్ను పెళ్ళాడతాను'' గట్టిగా.

''తప్పకుండా! అంతవరకు నీ కోసం నిరీక్షిస్తాను'' హామీ ఇస్తున్నట్లుగా అంది.


మళ్లీ తను పుస్తకాల పురుగయ్యాడు. అమెరికా వెళ్ళాలి. భానుని దక్కించుకోవాలి. నిత్యం ఇవే ఆలోచన్లు.

ఒకరోజు సాయంకాలం...ఏరు నిండుగా ప్రవహిస్తోంది. కోతకొచ్చిన వరిపైరులా. అరవిచ్చిన ముద్దమందారంలా. తన ఒళ్ళో పడుకొన్న భాను హఠాత్తుగా లేచింది.

''హర్షా! నీకు ఈదడం వచ్చా!'' అంది చిలిపిగా.

భాను ముందు అడ్డంగా తలూపడం అలవాటు లేదు. ''కొంచెం వచ్చు'' అన్నాడు.

నిజానికి ఆ కొంచెం కూడా రాదు. నీటిలో దిగిన భానుని చూడ్డం ఇష్టమే కానీ నీరంటే భయం.



''అయితే మనిద్దరం ఈత మొదలెడదాం. ఎవరు గెలుస్తారో చూద్దాం!'' అంటూ మరేం ఆలోచించకుండా నీళ్ళల్లోకి దిగింది. అచ్చం చేపపిల్లలా పల్టీలు కొట్టింది.

మెల్లగా.. నీటిలోకి అడుగు పెట్టాడు. మోకాళ్ళ వరకు నీళ్ళొచ్చాయి.

కాళ్ళు టపటపలాడిస్తూ.. ప్రవాహం వైపు సాగిపోతున్న భాను కదలికలు గమనించసాగాడు. పసిమిఛాయతో మెరిసిపోతున్న కాళ్ళు అందంగా మెరుస్తున్నాయి.

## లక్కీ గర్ల్!

**కొంతమంది హీరోయిన్లు అదృష్టాన్ని నమ్ముకుంటారేమో! కళ్యాణ్‌రామ్ హీరోగా నటించిన 'అతనొక్కడే'లో హీరోయిన్ అవకాశాన్ని పొందిన సింధు తులానీని ఇప్పుడంతా లక్కీగర్ల్ అంటున్నారు. తమ్మారెడ్డి భరద్వాజ కొత్త చిత్రం 'పోతేపోనీ'లో నటిస్తున్న ఈ భామకి మళ్లీ ఇంకో అవకాశం దొరికింది. ఎస్వీ కృష్ణారెడ్డి కొత్త చిత్రంలో హీరోయిన్ ఛాన్స్ కొట్టేసింది సింధు. 'ఇద్దరు మంచి డైరెక్టర్ల చిత్రాల్లో నటించడం నాకెంతో హేపీగా ఉంది. నా టాలెంట్‌ని నిరూపించుకుంటాను' అంటోంది సింధు. బెస్టాఫ్ లక్!**

పైట ఏనాడో పట్టుజారి కొట్టుకుపోయింది.

తన గుండె వేగం హెచ్చింది. లంగా, జాకెట్టుతో నీటి మీద తేలిపోతున్న భానుని చూసి ఆగలేకపోయాడు.

నడిచాడో, పాకాడో, పరుగులు తీసాడో తెలీదు. ఒడుపుగా ఆమెని బంధించాడు.

నీటిలో బాగా మునిగి, అంగాంగ ప్రదర్శనతో పరువపు సంపదను బట్టబయలు చేస్తున్న ఆ సౌందర్య గంగని ఒడ్డుకి చేర్చాడు.

నీటిపాలైన వోణీని పారేసుకున్న ఆ అందాలభామకి సారెగా తన షర్ట్ అందించాడు.

ఆమె బుగ్గలు ఎరుపెక్కాయి. ఆచ్ఛాదన లేని అతని గుండెమీద అభిమానంగా తల వాల్చిందామె.

ఒంట్లో వేడి జర జరా పాకుతూంటే...ఏదో గమ్మత్తయిన సుఖం ఇద్దరికీ కావాలనిపిస్తోంది. ముంచుకొస్తున్న నీరులా.. ఆవేశం, ఉద్రేకం ఉప్పె

నలా తన్నుకొచ్చాయి.

తనలో మార్పుకి, చైతన్యానికి, మేధస్సుకి కారణమైన ఆమెని విడిపోలేనంతగా పెనవేసుకున్నాడు. చివరి ఘట్టం పూర్తయినట్లు.. ఇద్దరిలో అనంతమైన తృప్తి.

ఇంటర్ తర్వాత ఇంజనీరింగ్ చదువు, ఆ తర్వాత అమెరికా, భాను లెటర్స్ ఎప్పటికప్పుడు అందుకుంటూనే ఉన్నాడు.

కానీ ఆరు నెలలైంది. హఠాత్తుగా ఆమె లెటర్స్ రాయడం మానేసింది. అందుకే వెంటనే ఇండియా వచ్చేయాలనిపించింది.

★ ★ ★

## మరో హిట్?

**యూత్ హీరోగా అందర్నీ అలరిస్తున్న బన్నీ హీరో అల్లు అర్జున్ మళ్లీ ఆర్య దర్శకుడు సుకుమార్ దర్శకత్వంలో రూపొందనున్న కొత్త చిత్రంలో నటిస్తున్నారు. ఈ కాంబినేషన్ గురించి ఇప్పటికే మంచి అంచనాలు ఉన్నాయి. కొత్తదనంతో కూడిన సబ్జెక్ట్‌తో ఈ చిత్రం రూపుదిద్దుకుంటోంది. ఆర్య తరహాలోనే ఈ చిత్రం మంచి హిట్ అవుతుందని అంతా భావిస్తున్నారు. అదే జరిగితే ఈ కాంబినేషన్‌లో మరిన్ని చిత్రాలు రాగలవంటున్నారు. చూద్దాం?**

ఎయిర్‌పోర్ట్‌లో తల్లిదండ్రులు, బంధువులతోపాటు అరడజను అమ్మాయిలు కూడా తనని రిసీవ్ చేసుకోవడానికి రావడం చూసాడు హర్ష. మనసులోనే నవ్వుకున్నాడు. అందరికీ నమస్కరించి వాళ్ళిచ్చిన స్వీట్లు, బొకేలు అందుకున్నాడు.

ఆ రాత్రి భోజనాలయ్యాక తల్లీ తండ్రి పెళ్ళికూతుళ్ళ ఫోటోలందించారు.

ఏ ఫోటో చూసినా కొత్తపాలెంలో ఉన్న భానుమతి రూపమే కనిపిస్తోంది.

ఫోటోలన్నీ తిరిగిచ్చేస్తూంటే రామ్మోహన్ చికాగ్గా అన్నాడు-

''కొంపదీసి ఎవర్నయినా ప్రేమించావా!''

నవ్వొచ్చింది హర్షకి. కొడుకెవర్నయినా ప్రేమిస్తే ఈ తండ్రులెందుకో చికాకుపడటం? కట్నం పోతుందనా! కన్నకొడుకు ఆ అమ్మాయి ప్రేమలో పడి దూరమవుతాడనా!

కాత్యాయని కోపంగా కొడుకు వైపు చూస్తూ ''అందచందాలు, కులగోత్రాలున్న పిల్లని కొంపకి తీసుకురా. అమెరికా నుండి వచ్చావు. నీ వేల్యూస్‌కి తగినట్లుండాలి'' అంది.

మండింది హర్షకి. ఎందుకీ కులగోత్రాలు. అయినా తన పెళ్ళాం ఎలా ఉంటే వీళ్ళకెందుకు? తను అమెరికా నుండి వచ్చినా ఆస్ట్రేలియా నుండి వచ్చినా వీళ్ళకెందుకు?


తను అమెరికా వెళ్ళడానికి కారణం భాను. ఆ బొమ్మని కొన్నాళ్ళు మనసులో ఆరాధించాడు. ఇప్పుడా అందాల భామ చేయందుకోవాలనుకుంటున్నాడు.

ఈ పేరెంట్స్ ఏమనుకున్నా సరే భానుని వొదులుకోలేడు.

''మీరు చెప్పిన సంబంధాలు చేసుకోను. దయచేసి నన్నొదిలేయండి'' అన్నాడు కాస్త గట్టిగానే.

''వజ్రం పుట్టిందనుకున్నాం. బండరాయిని కన్నామని ఇప్పుడే తెలిసింది'' మళ్ళీ కాత్యాయని సణుగుడు.

హర్ష చిరునవ్వుతో తల్లి వంక చూసాడు. ఆ



నువ్వు బండరాయినే కన్నావమ్మా! భాను వల్ల వజ్రంగా మారాను. అందామనుకున్నాడు. అయినా వీళ్ళతో తనకి పనేమిటి? భాను తోడు జీవితాంతం ఉంటే చాలు.

ఆ రాత్రి బెడ్ మీద పడుకొని భాను పంపించిన ఫోటోలు చూడసాగాడు.

బొండుమల్లెలా.. నిండుగా చిరునవ్వుతో కొత్తపాలెం భామ భాను పలకరిస్తోంది.

''భానుమతీ! ప్రతీక్షణం నా మతి పోగొడుతున్నావు. నీకు దూరంగా ఉండలేనని వచ్చేసాను'' అంటూ ఫోటోని ముద్దాడేడు.

హఠాత్తుగా అమెరికాలో జరిగిన సంఘటన గుర్తొచ్చింది.

ఇండియా వచ్చేస్తూ ఫ్రెండ్సందరికీ పార్టీ ఇచ్చాడు. తనని గాఢంగా ప్రేమించిన సోఫియా బాధగా అంది.

''అమెరికా లైఫ్ వొదులుకొని ఇండియా వెళ్ళడమేమిటి హర్షా! ఈ జీతం అక్కడుండదు. ఈ లైఫ్ అక్కడ కనిపించదు. నిన్నింతగా ప్రభావితం చేసిన వ్యక్తి ఎవరున్నారక్కడ?''

హాయిగా నవ్వాడు. వెంటనే ఫోటోలు చూపించాడు.

కొత్తపాలెం జూనియర్ కాలేజి, ఉప్పొంగే ఏరు... అందాలభామ భానుని రకరకాల ఏంగిల్స్‌లో తీసిన ఫోటోలవి.

సోఫియా కొన్ని క్షణాలచేతనంగా ఉండిపోయింది. ఆమె పెదాల నుండి 'మార్వలెస్' అనే మాట వెలువడింది.

''సోఫియా! కేవలం ఒక అమ్మాయి అందం వల్ల పిచ్చివాణ్ణయి ఇండియా మళ్లీ వెళ్లడం లేదు. నేనీ స్థితికి రావడానికి కారణం వెనుక భాను హస్తముంది. ఆమెని స్వంతం చేసుకుందామన్న ఆకాంక్ష వల్లో, మరే ఆకర్షణ వల్లో తెలీదు. ఆమె చెప్పినట్లు విన్నాను. రోమియోలా సినిమాలకి, షికార్లకి తిరిగేవాణ్ణి. నా చెడు తిరుగుళ్ళు మొత్తం మాన్పించి నన్నో మనిషిని చేసింది భాను. ఆమె కోసం అహర్నిశలు కష్టపడ్డాను. రాయిని రత్నంలా మార్చే శక్తి ఓ స్త్రీకుందనే నిజం తెలుసుకున్నాను. అమెరికా వెళ్ళితనేనే ఆమెతో పెళ్ళి జరుగుతుందని షరతు పెట్టింది. ఆమె కోసం అంతరిక్షమైనా వెళ్ళాలనిపించింది. నన్నొక ఉన్నతమైన వ్యక్తిగా తీర్చిదిద్ది అన్నిట్లోనూ నెంబర్ వన్‌గా ఉండాలని బోధించిన భానుని దూరం చేసుకోలేను. అందుకే ఈ ఇండియా ప్రయాణం!'' అన్నాడు. సోఫియా ప్రశంసగా చూసింది.

ఫోటోలు డైరీలో ఉంచి భారంగా నిట్టూర్చాడు హర్ష. సడన్‌గా భాను ఉత్త

రాలు రాయడమెందుకు మానేసింది? ఏం జరిగిందసలు?

అసలు బ్రతికుందా! ఆ ఊహ భరించలేనట్లు కళ్ళు మూసుకున్నాడు.

'ఆకాశం నువ్వు, భూమి నేను, కలిసే క్షణం కోసం ఎదురుచూస్తున్నాను' ఆఖరి ఉత్తరంలో ఆఖరి వాక్యం అది.

అసలేం జరిగింది భానుకి. తను భానుకి ప్రాణం కన్నా ఎక్కువ. తనకోసం సర్వం అర్పించింది. అలాంటి వ్యక్తి ఒక్కసారిగా తనకి దూరమవాలని ఎందుకు ప్రయత్నించినట్లు?

ఏదో జరిగింది! మరి ఆలస్యం చేయకుండా కొత్తపాలెం వెళ్ళాలి. అసలు హర్షకి ఆ రాత్రే కొత్తపాలెం వెళ్ళాలనిపించింది. కానీ..ఇంట్లో తల్లిదండ్రులు, బంధువులు హడావుడి చూశాక భాను ప్రసక్తి తేవడం మంచిది కాదనిపించింది.

★ ★ ★

''పూజారిగారికి ఆరు నెలల క్రితం బాగా సుస్తీ చేసింది. అందుకే కూతురు భానుమతికి వయసు మళ్ళిన మాస్టారికిచ్చి పెళ్ళి చేసారు. అమ్మాయిగారికి పెళ్ళి ఎంతమాత్రం ఇష్టం లేదు. మిమ్మల్ని ప్రేమించానని, ఇంట్లో చెప్పారుట కూడా! అమెరికాలో ఇంజనీరు నిన్ను పెళ్ళాడతాడా అని గొడవ చేసి బలవంతంగా ఆమెకి పెళ్ళి చేసారు. అప్పటికే పూజారిగారు ఆర్థికంగా చితికిపోయారు. పెళ్ళయిన రెండు నెలలకే భానుమతిగారి మొగుడు యాక్సిడెంట్‌లో పోయారు. ఆ షాక్ తట్టుకోలేక పూజారిగారు కూడా పోయారు. ఆ ఇంట్లో భానుమతిగారొక్కరే ఉంటున్నారిప్పుడు. కష్టాలు కడుపులో దాచుకొని, చిన్న ఉద్యోగం చేస్తూ బ్రతుకుతున్నారు'' చెప్పడం ముగించింది టీ కొట్టు సమ్మక్క.

తాగుతున్న టీ గ్లాసు హర్ష చేతిలోంచి జారిపోయింది. గ్లాసులాగే గుండె పగిలింది. సమ్మక్క చేతిలో ఇరవై రూపాయిల నోటుంచి యేటి వైపు నడిచాడు.

చిన్న చప్పుడు చేస్తూ ప్రవాహం ముందుకి సాగిపోతోంది. ఈ ఒడ్డునే భాను, తను ఎన్నో మధురానుభూతులు పంచుకున్నారు.

బాగా చదివి ఆమెకన్నా నెంబర్ వన్‌గా ఉంటేనే, ఆమెని గెలుచుకోవడం సాధ్యమవుతుందని ప్రామిస్ చేసింది ఒడ్డున. అలాగే ఆమె సర్వస్వం తనకర్పించింది. ఆమె వల్లే ఇంజనీరయ్యాడు. ఆ మేలు మరువగలడా!

తమిద్దరి స్నేహానికి, ప్రేమకి, ప్రణయానికి, శృంగారానికి సాక్షి ఈ యేటి ఒడ్డు.

ఎన్ని ఒడిదుడుకులొచ్చినా, ఎన్ని ఆటుపోట్లు, తుపాన్లు ఎదురైనా ఏరు ఒడ్డుతో సంబంధం తెంపుకోలేదు.

కానీ..ఈ మనుషుల్లో మాత్రం ఎంత మార్పు. జీవితాల్లో ఎంత అలజడి. గలగలా గోదారిలా నవ్వుతూ, తుళ్ళుతూ ఈ ఒడ్డున తిరిగేది భాను. ఎలా ఉందో! గబుక్కున అక్కడ నుండి లేచాడు.

పూజారిగారింటి వైపు అతని అడుగులు వేగంగా పడ్డాయి.

అప్పటికే చుట్టూ చీకట్లు అలుముకున్నాయి.

సరిగ్గా అప్పుడే హాల్లో లైటు వేసిన భాను గుమ్మంలో ప్రత్యక్షమైన హర్షని చూసింది. ఆమె కళ్ళల్లో కొత్తవెలుగు ప్రసరించింది.

''హర్షా! నువ్వేనా! ఎన్నాళ్ళకి చూసాను'' ఉత్సాహంగా అంది.

ఆ ప్రేమలో మార్పులేదు. మనిషి బాగా సన్నబడింది.

హర్ష గుండె వేగంగా స్పందించింది. ఆమె వైపు అడుగులు వేసి మునుపటిలాగే ఆమె భుజాల మీద చేయి వేసాడు. ''భానూ! ఇలా మారిపోయావేంటి?''

అతని చర్యకి స్తంభించిపోతూ రెండడుగులు వెనక్కి వేసిందామె.

''అదేమిటి భానూ! నేను రావడం నీకిష్టం లేదా!'' వింతగా ఆమె వైపు చూసాడు.

ఏం సమాధానం చెప్పాలో తెలీక తలవొంచుకొందామె. హర్షని ఎంతగానో ప్రేమించింది. కానీ ఏం లాభం? విధి వక్రించింది.

''ఊళ్ళో అడుగుపెట్టగానే అన్ని విషయాలు తెలిసే ఉంటాయి. ఇప్పుడు నేను వితంతువుని. నీకేమీ కాను'' ఇంకా ఏదో చెప్పబోయింది.

మరి వినలేనట్లుగా ఆమె నోరు మూస్తూ ప్రేమగా దగ్గరికి తీసుకున్నాడు హర్ష.

''భానూ! ఆనాడు ఏటి ఒడ్డున పంచభూతాల సాక్షిగా కలిసాం. అప్పుడే నువ్వు నా స్వంతమయ్యావు. నువ్వు ఎంకరేజ్ చేయకపోతే అమెరికా వెళ్ళేవాడిని కాదు. మగాడికి కష్టసుఖాల్లో పాలుపంచుకొని అనుక్షణం ధైర్యం చెప్పి, వెన్నంటి పిలిచే అమ్మాయే అర్ధాంగిగా కావాలనుకున్నాను. ఇంటర్ చదివిన దగ్గర నుండి నువ్వే నా ఆరాధ్య దేవతవి. అన్నింటిలోను నెంబర్ వన్‌గా ఉంటేనే నీకిష్టం కూడా! ఆదర్శమూర్తిగా కూడా నిలిచి నీ చేయందుకుంటున్నాను ఇప్పుడు. ఓ స్త్రీని ప్రేమించాక..ఆమె వితంతువు అయినా విధి వంచితురాలైనా ఆమెని పెళ్ళాడే వాడే నిజమైన ప్రేమికుడు'' అంటూ ఆమె నుదుట సిందూరం దిద్దాడు హర్ష.

గాలి సన్నాయి రాగాలు మోసుకొచ్చింది. శివాలయంలో గంటలు మోగాయి.

ఊహించని పరిణామానికి విస్తుపోతూ ఒక్కసారిగా అతణ్ణి చుట్టేసిందామె.

''హర్షా! నిజంగా నువ్వు నెంబర్ వన్. అమెరికా వెళ్ళినవాడు, ఈ కొత్తపాలెం మళ్ళీ వచ్చి నీ చేయందుకుంటాడా అని అందరూ అంటూంటే గత్యంతరం లేక పెళ్ళికి తలవొంచాను. విధి నన్ను వితంతువుగా మార్చింది. నీ మంచి మనసు వల్ల నాలో మళ్ళీ వసంతం కురిసింది.

హర్షా! మగువకిచ్చిన మాట నిలబెట్టుకునే వాళ్ళు ఈ ప్రపంచంలో ఎందరున్నారో చెప్పు. ప్రేమ పేరుతో అమ్మాయిల్ని లోబరుచుకొని తర్వాత లక్షల కట్నానికి అమ్ముడుపోయే వాళ్ళే ఎక్కువ. నువ్వు నా భర్తవైనందుకు నిజంగా గర్వపడుతున్నాను'' అంది సంతోషంగా.

భాను కళ్ళల్లో మెరుపులు గమనించి, బాహువుల్లో ఆమెని బంధించాడు.

''మరి నీ భర్త..శృంగారంలో కూడా నెంబర్ వన్ అనిపించుకోవాలని తహతహలాడుతున్నాడు. ఇప్పటికే ఒకర్నొకరు పొగిడేసుకుని టైమ్ వేస్ట్ చేసాం'' అంటూ ఆమెని ఒడుపుగా మంచం మీదకి తీసుకెళ్ళాడు.

దూరంగా ఏటి ప్రవాహం ఇప్పుడు మధురమైన పాటలా ఆ ఇద్దరికీ వినిపిస్తోంది. తననో గొప్ప వ్యక్తిగా తీర్చిదిద్దిన ఆ మగువ అందానికి మోకరిల్లి మెల్లమెల్లగా ఆమెని వశం చేసుకోసాగాడు. ఆమెకిచ్చిన మాట నిలబెట్టుకున్నాననే తృప్తి అతనిలో నిండుగా ఉంది.

భాను గులాబిరంగు అధరాలు అతణ్ణి మనసారా ముద్దాడాయి. ఆకాశాన్ని అందుకున్నాననే ఆనందంతో అతణ్ణి తనలో విలీనం చేసుకొంది.

తన మాట నిలబెట్టిన ఆ మగధీరుణ్ణి తనివి తీరా చూస్తూ అంది.

''హర్షా! ఇప్పుడు కూడా నువ్వే నెంబర్ వన్!''

☆

